సజావుగా పోలింగ్..

- ఆకట్టుకున్న ఆదర్శ పోలింగ్ కేంద్రాలు
- ఉదయాన్నే బారులుదీరిన ఓటర్లు


జూలూరుపాడు: ఓటు వేసిన చంటిపిల్ల తల్లి

పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావడంతో మహిళలు ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి వరుసలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధులు, వికలాంగులకు మున్సిపల్ సిబ్బంది సహకరించి పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్లి ఓటు వేయించారు. పట్టణ పరిధిలోని సింగరేణి మహిళా కళాశాల, సెయింట్ మేరీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఆకట్టుకున్నాయి. ఆదర్శ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ ప్రియాంక అల సందర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు తాండ్ర వినోద్‌రావు, రామసహాయం రఘురాంరెడ్డి విద్యానగర్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పాత పాల్వంచలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, పద్మావతి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేటీపీఎస్ ఈఈ కార్యాలయం వద్ద కేటీపీఎస్ 5, 6 దశల కర్మాగారం చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా, చుంచుపల్లి మండలంలో 62.31 శాతం, ఇల్లెందులో 69.11 శాతం, టేకులపల్లిలో 74 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

-సాక్షి నెట్‌వర్క్


సుజాతనగర్: నాయకులగూడెంలో వృద్ధురాలిని ఎత్తుకొని పోలింగ్ కేంద్రానికి వస్తున్న దృశ్యం


కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచెలక పోలింగ్ బూత్‌లో బారులుదీరిన ఓటర్లు



ఇల్లెందు: దివ్యాంగుల ఆదర్శ పోలింగ్ కేంద్రం వద్ద డీఎస్పీ చంద్రభాను తదితరులు


పాల్వంచ: ఓటు వేసిన డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వాసుదేవరావు


సింగరేణి (కొత్తగూడెం): ఓటు వేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి కుటుంబ సభ్యులు


పాల్వంచ: ఓటు హక్కు వినియోగించుకున్న కేటీపీఎస్ సీఈ ప్రభాకర్‌రావు దంపతులు


ఇల్లెందు: పోలీసులు, సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ కరుణాకర్


ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో ఓటు వేసిన తొంభై ఏళ్ల వృద్ధుడు


చుంచుపల్లి: కొత్తగూడెంలో ఓటు వేసిన ములుగు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలతలెనీనా


సుజాతనగర్: పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు


చుంచుపల్లి: చంటిపిల్లతో ఓటేసేందుకు వస్తున్న దంపతులు


టేకులపల్లి: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి బిడ్డను ఆడిస్తున్న బంధువు


పాల్వంచరూరల్: పునుకుల గ్రామంలో తొలిసారి ఓటు వేసిన యువతులు


టేకులపల్లి: బేతంపూడిలోని పోలింగ్ బూత్‌లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరం


చుంచుపల్లి: ఓటు వేసిన దివ్యాంగురాలు


ఇల్లెందు: పట్టణంలోని ఓ పోలింగ్ బూత్‌లో ఎన్నికల విధుల్లో సిబ్బంది


కొత్తగూడెంఅర్బన్: కూలీలైన్‌లోని ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రంలో బారులుదీరిన మహిళలు


కొత్తగూడెంరూరల్: ఓటు వేసిన శతాధిక వృద్ధుడు


సింగరేణి (కొత్తగూడెం): ఓటు వేసిన సింగరేణి జీఎం శాలేంరాజు దంపతులు


కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలో తొలి సారి ఓటు వేసిన యువతులు



కొత్తగూడెంఅర్బన్: ఆదర్శ పోలింగ్ కేంద్రంలో..


చుంచుపల్లి: పెనగడపలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులుదీరిన జనం


సుజాతనగర్: ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ నేత నాగా సీతారాములు దంపతులు


పాల్వంచరూరల్: వాహనంలో వచ్చిన ఓటర్లతో ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి


పాల్వంచ: ఇందిరా కాలనీ పోలింగ్ బూత్‌లో బారులుదీరిన ఓటర్లు

క్లుప్తంగా

సీబీఎస్ఈలో ఎస్ఆర్ ఉత్తమ ఫలితాలు

కొత్తగూడెంఅర్బన్: సీబీఎస్ఈ బోర్డు విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో ఎస్ఆర్ ప్రైమ్ కొత్తగూడెం విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. అంకితభావం, కృషి, పట్టుదలతో, అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన వారిలో ఉత్కర్ష్ - 479/500, లిఖిత్ - 459/500, ఇషాన్ - 451/500, సుశాంత్ - 446/500, హరీశ్ - 444/500, ప్రణతి - 420/500 మార్కులు సాధించారని, 100 శాతం ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్లు మధూకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, సీజడ్ఐ మనోజ్‌చౌదరి, డీజీఎం జి.లక్ష్మణ్‌రావు, జోనల్ ఇన్‌చార్జ్ సతీశ్, ప్రిన్సిపాల్ క్రాంతికుమార్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జూలూరుపాడు: గుండెపుడి లింగాల గుట్టపై ఉన్న శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీ వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ పూజారి తేరాల వెంకట హనుమత్ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ కోటయ్య, లక్ష్మీ దంపతులచే శ్రీవారితో శ్రీదేవి, శ్రీభూదేవితో కల్యాణాన్ని జరిపించారు. కార్యక్రమంలో జూలూరుపాడు వైస్ ఎంపీపీ గాదె నిర్మల, కృష్ణయ్య, దుద్దుకూరి శ్రీనివాసరావు దంపతులు, జవ్వాజి శ్రీనివాసరావు, చింతకాయల శ్రీనివాసరావు, మల్లెల ముత్తారావు, కల్యాణపు పిచ్చయ్య, మహాలక్ష్మి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

ఓటర్లకు ధన్యవాదాలు


ధన్యవాదాలు తెలుపుతున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): దేశ భవిష్యత్ కోసం ఓటును వినియోగించుకున్న కొత్తగూడెం నియోజకవర్గ ఓటర్లకు కాంగ్రెస్ నాయకులు సోమవారం ధన్యవాదాలు తెలిపారు. ఓట్ల పండుగ కార్యక్రమం ముగిసిన తరువాత రామవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని 36 వార్డులు, 21 పంచాయతీల్లో ప్రజలు ఓట్లు వేశారని, వారి కోసం ప్రకృతి కూడా సహకరించిందని, ఎండ రాకుండా ఉందని తెలిపారు. సాయంత్రం ఎండ ఉన్నప్పటికీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవటం అభినందనీయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయం తథ్యమని, అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. సమావేశంలో కాంగ్రెస్, సీపీఐ, వివిధ యూనియన్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

లాలయ్య త్యాగం మరువలేనిది


నివాళులర్పిస్తున్న నాయకులు

ఇల్లెందు: సీపీఎం పట్టణ, మండల కార్యదర్శి, సీఐటీయూ నాయకులు మాచర్ల లాలయ్య త్యాగం మరువలేనిదని సీపీఎం మండల కార్యదర్శి ఎస్ఏ నబీ తెలిపారు. సోమవారం సీపీఎం కార్యాలయం వద్ద మాచర్ల లాలయ్య ఆయన 19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాలయ్య అను నిత్యం ప్రజల కోసమే పనిచేశారని తెలిఆపరు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణ, మోహన్‌రావు, లక్ష్మీ, మాదారపు వెంకన్న, మహమూద్, తాళ్లూరి పద్మ, శ్రీను, లక్ష్మణ్, సత్యనారాయణ, లీలా, నాగమణి, ఆంజనేయులు, షకీల్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఓటు వేసిన యువత

ఇల్లెందురూరల్: తొలిసారి ఓటు హక్కు పొందిన యువత ఉత్సాహంగా ఓటు వేశారు. తొలి ఓటును సమర్థులైన నేతకే వేశామని ఆనందం వ్యక్తం చేశారు. తొలిసారి ఓటు వేసిన కొందరి అభిప్రాయాలు..


తొలిసారి ఓటు వేసి వస్తున్న యువతీ, యువకులు

ఓటు వేయడం బాధ్యత



ఎన్నికల్లో ఓటు వేయడం ప్రతి పౌరుని బాధ్యత. దాన్ని విస్మరిస్తే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్టే. పెద్దలు చెప్పిన ఈ మాటలతో నా తొలి ఓటును నిజాయితీగా వేశాను. మంచి నేతకు ఓటు వేశానన్న తృప్తి కలిగింది. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తా.

-సముద్రాల మేఘన, విజయలక్ష్మినగర్

విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చాలి



తొలిసారి ఓటు వేసే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. ఎలాంటి పక్షపాతం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయాలన్న మనస్తత్వం కలిగి ఉన్న మంచి నేతకే ఓటు వేశా. అటువంటి వారే విద్య, ఉద్యోగ రంగాలలో అవకాశాలను మెరుగుపరుస్తారని నా నమ్మకం.

-బానోత్ స్వాతి, శీత్లాతండా, పోలారం

సంతోషంగా ఉంది



ప్రభుత్వం ప్రకటించిన విధంగా 18 ఏళ్లు రావడంతో ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నా. తొలిసారి ఓటు వచ్చిన ఆనందంతో సద్వినియోగం చేసుకున్నా. మంచి పరిపాలనని ఇవ్వగలిగే వ్యక్తికి ఓటు వేశానన్న సంతోషం మిగిలింది.

-టి.నిఖిత, సుభాష్‌నగర్, ఇల్లెందు మండలం

మంచి చేస్తారన్న నమ్మకంతో..



ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికలను తేలిగ్గా తీసుకోరాదు. పోటీ చేస్తున్న అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఓటు వేయాలని ముందే నిర్ణయించుకున్నా. భవిష్యత్‌లో నిజాయితీగా మంచి చేస్తారన్న నమ్మకం కలిగించిన వారికే ఓటు వేశాను.

-ధరావత్ శ్రీవల్లి, రేపల్లెవాడ, ఇల్లెందు మండలం


అటెన్షన్ ప్లీజ్

గుంత తవ్వారు.. వదిలేశారు..

మండల కేంద్రంలోని రామాలయం వద్ద రోడ్డు పక్కన గుంత తవ్వి పూడ్చి వేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో సోమవారం అటువైపు మేత కోసం వెళ్లిన ఆవు ప్రమాదవశాత్తు గుంతలో పడి తీవ్ర గాయాలపాలైంది. గమనించిన స్థానికులు అతి కష్టం మీద ఆవును గుంతలో నుంచి బయటకు తీశారు. సుమారు రెండు గంటలపాటు స్థానికులు శ్రమించి ఆవును బయటకు తీయడంతో దానికి ప్రాణాపాయం తప్పింది. అసలు ఈ గుంతను ఎవరు తవ్వారు? ఎందుకు తవ్వారు? అనే విషయాలు తెలియడం లేదని స్థానికులు అంటున్నారు. గుంతను తవ్వి నిర్లక్ష్యంగా వదిలేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-టేకులపల్లి


గుంతలో పడిన ఆవును బయటకు తీసేందుకు శ్రమిస్తున్న స్థానికులు